ప్రజాశక్తి

మంగళవారం 2 ఏప్రిల్ 2024   8 పేజీలు





ప్రకాశం   బాపట్ల

పది మూల్యాంకనం ప్రారంభం

95 శాతం మంది ఉపాధ్యాయులు హాజరు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో పదో తరగతి మూల్యాంకనం సోమవారం ప్రారంభమైంది. పదో తరగతి మూల్యాంకనానికి కేటాయించిన ఉపాధ్యాయులలో 95 శాతం హాజరయ్యారు. ఇటీవల పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. పదో తరగతి మూల్యాంకనం కోసం ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పదో తరగతి మూల్యాంకనం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు చేపట్టారు. స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో 'నో సెల్‌ఫోన్ జోన్'గా ప్రకటించటంతో విధులలో పాల్గొన్న చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంట్ వద్ద మొబైల్ ఫోన్లు లేకుండా చర్యలు చేపట్టారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు, విధులలో పాల్గొన్న వారికి క్యాంటీన్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించారు. పదోతరగతి మూల్యాంకనానికి మొత్తం 980 మందిని కేటాయించగా, వారిలో సుమారు 900 మంది విధులకు హాజరయ్యారు. 10 శాతం మంది వివిధ అనారోగ్య కారణాలతో హాజరు కాలేదు. జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను పరిశీలించారు. విధులలో పాల్గొన్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విధులలో కేటాయించిన వారు 100 శాతం హాజరయ్యేలా చూడాలని డిఇఒ ఆదేశించారు. మూల్యాంకన ప్రక్రియలో జిల్లా విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

పింఛన్లు ఇంటి వద్దే ఇవ్వాలి

సిపిఎం డిమాండ్

పింఛన్..హీట్ పెంచెన్.!

- వేడెక్కుతున్న రాజకీయం
- వాలంటీర్లతో పంపిణీ వద్దంటూ ఎన్నికల కమిషన్ నిర్ణయం
- సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు
- ఇంతవరకూ పెన్షన్‌దారులకు నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న వైసిపి, టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నెలాఖరులోనే పింఛన్‌దారులకు అందించాల్సిన డబ్బులు బ్యాంకుల నుంచి డ్రా చేసి వాలంటీర్లకు ఇచ్చేవాళ్లు. వాలంటీర్లు ఒకటో తేదీన ఇంటింటికీ తిరిగి వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ డబ్బు ఇచ్చేవాళ్లు. ఈ ప్రక్రియ సహజంగా సాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్లతో పింఛన్ల పంపిణీ చేయవద్దంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. సచివాలయ సిబ్బందితోనే పంపిణీ చేయాలని సూచించింది. కారణాలేమైనా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సచివాలయాల నుంచి పింఛన్ల పంపిణీ ఒకటో తేదీ జరగలేదు. సిబ్బంది కూడా ఈ ప్రక్రియలో కనిపించలేదు.



పింఛన్ అందజేస్తున్న వాలంటీర్ (ఫైల్)

ఇప్పటికీ సచివాలయాలకు పింఛను డబ్బులు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచే నిధులు ఇవ్వలేదని సమాచారం. వృద్ధులు, వికలాంగులు నిరాశగా ఉన్నారు. సచివాలయాలకు వెళ్లి తెచ్చుకోవడం కూడా కొందరికి ఇబ్బందిగానే ఉంది. ఎందుకంటే వృద్ధులు చాలా మంది నడవలేనోళ్లు కూడా ఉన్నారు. మంచంలో ఉన్నవాళ్ల సంఖ్య భారీగానే ఉంది. వీళ్లందరూ సచివాలయాల వద్దకు వెళ్లలేని పరిస్థితి కూడా వాస్తవంగా ఉంది. ఎన్నికల్లో ఈ ప్రక్రియ తప్పదు కూడా.. ఇందుకోసం సచివాలయాలకు ఎలా రావాలో కూడా వాలంటీర్ల గ్రూపుల్లో నిబంధనలను కూడా లబ్ధిదారులు తెలుసుకునేలా పెట్టారు. అయితే ఇక్కడ నుంచే పింఛన్ల రాజకీయం మొదలైంది. పింఛన్ల పంపిణీపై వాలంటీర్లను పక్కనబెట్టాలన్న ఎన్నికల కమిషన్‌ను పాలక పక్షం ఇంకోలా ఉపయోగించుకునే యత్నం చేసిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గ్రూపుల్లో పెట్టిన సమాచారం మేరకు వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయబోరని, వారివద్ద ఉన్న పరికరాలు కూడా తిరిగి ఇచ్చేయాలని, లబ్ధిదారులు ఆధార్‌కార్డు తీసుకుపోవాలని, ఇంకా జగన్ బొమ్మ ఉన్న పింఛను కార్డులు కూడా పక్కనబెట్టాలని నిబంధనల్లో పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు అందరూ గుర్తింపు కార్డులతో సచివాలయానికి రావాలని చెబుతున్నారు. వృద్ధులు నిజంగానే అక్కడకు వెళ్లడానికి ఇబ్బందిగానే భావిస్తున్నారు. ఈ కారణాలతో వాలంటీర్లను పక్కనబెట్టినందునే పింఛన్లు ఆగిపోయాయనే చర్చ సహజంగానే వచ్చింది. గ్రూపుల్లో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అని పెట్టినా బయట చర్చల్లో మాత్రం తెలుగుదేశం నేతల వల్లేనని ప్రచారం చేసుకుంటున్నారని సమాచారం. రెండు పార్టీల నడుమ పింఛన్ల రాజకీయం వేడెక్కింది. దీన్ని రాజకీయంగా వృద్ధుల్లో తమ పార్టీపై వ్యతిరేకత పెంచేలా చేస్తున్నారని తెలుగుదేశం నేతలు ధ్వజమెత్తుతున్నారు. వైసిపిపై ఎదురుదాడి ▶ 2లో

సురక్షిత నీరెక్కడ.?

- ఎండిన చెరువులు..
- పనిచేయని బోర్లు
- కలుషిత జలంతో అనారోగ్యాల బారిన జనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎండలు ప్రతాపాన్ని చూపుతున్నాయి. నాలుగు నెలలుగా వర్షాలు కురిసిన పరిస్థితి లేదు. మంచినీటి చెరువులు ఎండిపోయాయి. భూగర్భజలాలు అడుగంటాయి. మంచినీటి బోర్లు పనిచేయడం లేదు. కలుషిత జలాల కారణంగా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. సురక్షితమైన తాగునీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రక్షిత మంచినీరు అందిస్తామన్న ప్రభుత్వ హామీ నిధుల లోటు కారణంగా అమలుకు నోచుకోలేదు.



ఎండిపోయిన నాగులపాలెం చెరువు

జిల్లాలో సముద్ర తీరప్రాంతంలోని చీరాల, బాపట్ల, రేపల్లె ప్రాంత ప్రజలు, ఎగువన పర్చూరు, వేమూరు, అద్దంకి ప్రాంతాల్లో ఉన్న నల్లరేగడి భూములు ఉన్న ప్రాంత ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. తీరప్రాంతంలో ఉన్న రొయ్యల చెరువులు, సముద్రంలో ఆటుపోట్ల కారణంగా తీర ప్రాంతంలోని భూగర్భజలాలు ఉప్పు నీరుగా మారుతున్నాయి. ఎగువనున్న భూముల భూగర్భ జలాలు అడుగంటి, చెరువులు ఎండిపోయి ప్రజలు తాగునీటికి ఇక్కట్లు పడుతున్నారు. జిల్లాలో 459 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో ఉన్న రక్షిత మంచి నీటి పథకాలకు సంబంధించిన చెరువులు అడుగంటాయి. బోర్ల నుంచి కూడా సక్రమంగా నీరు వస్తున్న పరిస్థితి లేదు. ఉన్న నీరు కూడా పచ్చగా వస్తున్నాయి. పంచాయతీల్లో నిధుల లేమి కారణంగా నీటిని శుద్ధి చేయకుండా నేరుగా కుళాయిలకు విడుదల చేస్తున్నారు. మురుగు కాలువలు, మరుగు దొడ్లకు సమీపంలో ఉన్న కుళాయిల నీరు తాగి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం కొమ్మమూరు కాలువ, సాగర్ కాలువ ద్వారా వస్తున్న జలాన్ని సద్వినియోగం చేసుకుంటూ తాగునీటి అవసరాలను తీర్చాల్సి ఉంది. జలజీవన్ మిషన్ ద్వారా జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ నేతృత్వంలో చేపట్టిన పనులు అరకొరగా సాగుతున్నాయి. నిధులు సక్రమంగా విడుదల కాక సదరు పనుల్లో పురోగతి లేకుండా పోయింది.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 3,64,788 గృహాలు ఉండగా 2019 ఆగస్టు నాటికి 72,292 గృహాలకు కుళాయిలు ఉన్నాయి. జిల్లాలో ఉన్న అన్ని గృహాలకు తాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా మిగిలి ఉన్న 2,92,496 గృహాలకు కుళాయిలు ఇచ్చేందుకు లక్ష్యంగా జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టారు. కానీ గడిచిన ఐదేళ్లలో కొత్తగా 75,884 కుళాయిలు మాత్రమే ఇవ్వగలిగారు. ఎంచుకున్న లక్ష్యం ప్రకారం చూస్తే ఇంకా జిల్లాలోని 2,16,612 గృహాలకు మంచినీటి కుళాయిలు ఇవ్వాల్సి ఉంది. నిధులు విడుదల కాక మంచినీటి పథకాలన్నీ నిలిచిపోవడంతో జిల్లా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రాష్ట్రప్రభుత్వ వాటా ధనంతో ఈ పనులు చేపట్టారు. కేంద్రం నుంచి నిధులు వచ్చినప్పటికీ ▶ 2లో



మాట్లాడుతున్న డిఐజి పాలరాజు

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

- సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలి
- చెడు నడత కలిగిన వ్యక్తులను బైండోవర్ చెయ్యాలి
- గుంటూరు రేంజి డిఐజి పాలరాజు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ డిఐజి జి.పాలరాజు సూచించారు. సోమవారం గుంటూరు రేంజ్ డిఐజి బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చారు.. రాబోవు సార్వత్రిక ఎన్నికల దష్ట్యా జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి డిఐజి, జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ సమీక్షించి పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి తగిన సూచనలు చేశారు.

ముందుగా జిల్లా ఎస్పీ సార్వత్రిక ఎన్నికల దష్ట్యా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి, నమోదు చెయ్యబడిన కేసుల గురించి, సీజ్ చెయ్యబడిన నగదు, అక్రమ మద్యల గురించి, చెక్ పోస్ట్ ల వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీలు గురించి, బైండోవర్ చెయ్యబడిన వారి గురించి, ఎన్నికలకు సంబందించిన ఇతర వివరాలను గురించి పిపిటి ద్వారా క్లుప్తంగా డిఐజికి ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఎన్నికల నిర్వహణకు సర్వసన్నద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

పింఛన్..హీట్ పెంచెన్.!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. ఇలా ఇప్పుడు రెండు పార్టీల నడుమ గ్రామాల్లో పింఛను రాజకీయం వేడెక్కుతోంది. ఎన్నికల కమీషన్ ఆదేశాలపై చర్చలేదు. కోడ్ వల్ల కొన్ని ఆగిపోతాయని, ప్రత్యామ్నాయమార్గాలతో ఇస్తామనే ప్రచారం కూడా పెద్దగా లేదు. పార్టీలపరంగానే వీటిని చూస్తున్నారు. నెలాఖరులోనే పింఛను డబ్బులు విడుదల చేసి వాలంటీర్లకు ఇచ్చేవాళ్లు. అయితే ఇప్పుడు అలా జరగలేదు. కనీసం సచివాలయ సిబ్బందికి కూడా ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాలేదని సచివాలయ సిబ్బంది అంటున్నారు. దీంతో ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ జరగలేదు. జిల్లాలో వైఎస్ఆర్ పింఛన్ పథకం కింద 1,16.033 మంది లబ్ధిదారులు న్నారు. వీరికి నెలకు రూ.31.71 కోట్లు కేటా యిస్తున్నారు. ఇప్పుడు ఈ నిధులు విడుదల చేయనందునే పింఛన్లు పంపిణీ కాలేదని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. ఆర్థికంగా దివాళా తీసినందునే నిధులు విడుదల చేయ లేదని తెలుగుదేశం పార్లమెంటు అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. వైసిపి చీప్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. ఏదేమైనా వృద్ధులకు ఇబ్బంది లేకుండా ఈ రెండు నెలలు పింఛన్లు పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై ఎన్నికల కమిషన్ కూడా మరోసారి దృష్టి సారించి తగు ఆదేశాలు ఇవ్వాల్సి ఉంది.

సురక్షిత నీరెక్కడ.?

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం కారణంగా చేపట్టిన పనుల్లో విపరీతజాప్యం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ వేసవికి కూడా గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చిన పరిస్థితి లేకపోయింది.

సముద్రతీరప్రాంత గ్రామాలకు తాగునీటి కోసం కొమ్మమూరు కాలువ ఆధారంగా ఎగువ ప్రాంతంలో బోర్లు వేసి బావులు నిర్మించి పైపులైన్ల ద్వారా తాగునీరు ఇవ్వాల్సి ఉంది. ఎగువ ప్రాంతంలో కూడా రక్షిత మంచినీటి చెరువులు, బోర్ల ద్వారా తాగునీరు అందించాల్సి ఉంది. కానీ ఈ పథకాలేవీ కూడా అమలుకు నోచుకోలేదు. దీంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలు రక్షిత మంచినీరు లభించక అనారోగ్యాల పాలవుతున్నారు. బాపట్ల మండలం, పిన్నిబోయినవారిపాలెం గ్రామంలో కలుషిత జలాల కారణంగా అతిసార వ్యాధితో ప్రజలు మంచానపడ్డారు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. జిల్లాలోని నర్సాయిపాలెం, మురకొండపాడు, గుడిపూడి, కంకటపాలెం గ్రామాల చెరువులతో పాటు పర్చూరు, ఇంకొల్లు, యద్దనపూడి మండలాల్లో చెరువులు నీరు లేక అడుగంటాయి. ప్రజలు మంచినీటిని కొనుక్కోవడం సాధారణమైంది. కొన్ని ప్రాంతాల్లో దాతలు ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందిస్తున్నారు.

జిల్లాలో నెలకొన్న తాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ ఇటీవల సమావేశం నిర్వహించారు. ఈ నెల రెండో వారంలో నాగార్జున సాగర్ కాల్వల కింద జిల్లాలో ఉన్న 131 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, కృష్ణా, పశ్చిమ డెల్టా కింద ఉన్న మరో 52 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడానికి నీరు విడుదలవుతుందన్నారు గుండ్లకమ్మ నదీ పరివాహక ప్రాంతాలలోని చెరువులు నింపడానికి నీరు వస్తుందన్నారు. జలవనరులు అందుబాటులో లేని గ్రామాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు అందించే ఏర్పాట్లు అధికారులు చేయాలన్నారు. రానున్న కాలంలో ఎండలు పెరిగి తాగునీటికి కష్టాలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతిపంపులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు లేని గ్రామాలలో బోర్లు వేసి తాగునీరు అందించాల్సి ఉంది. ఇందుకు తగిన నిధులు విడుదల చేయాల్సి ఉంది. బోర్లు వేయడానికి అవకాశాలు లేని గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందించాల్సి ఉంది.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ ప్రశాంత వాతావణంలో ఎన్నికలు నిర్వహిస్తూ, ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా వారిలో భరోసా కల్పించాలన్నారు. జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు తరచూ సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణకు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలోని చెడు నడత కలిగిన వ్యక్తులు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దష్టి సారించి.. వారిపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ శాంతిభద్రతకులకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే బైండోవర్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అరెస్ట్ వారెంట్‌లను వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, అరెస్ట్ పెండింగ్ వున్న కేసులలో ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చెయ్యాలన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసి.. అక్రమంగా రవాణా జరిగే నగదు, మద్యాన్ని, ప్రజలను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగించే బహుమతులు, వస్తువులను కట్టడి చెయ్యాలన్నారు. ప్రతిరోజూ ఫ్లాగ్ మార్చ్‌లు, ఫుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే వెంటనే ఆ ప్రదేశానికి చేరుకునే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పీ టి.మురళీకష్ణ, బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకష్ణ, చీరాల డిఎస్పీ బి ప్రసాద్, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఏ.ఆర్ డిఎస్పీ ఎస్ చంద్రమోహన్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి మురళీకృష్ణ, ఎలక్షన్ సెల్ సిఐలు ఏ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ సింగయ్య, ఐటి కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.No.19/2023

దారం వెంకటకృష్ణారెడ్డి ... పిటీషనరు

V/s

ఆరేటి వెంకట్రావు వగైరా ... రెస్పాండెంట్స్

To

R1) ఆరేటి వెంకట్రావు తండ్రి చిన్న ముసలయ్య పొదిలి రోడ్డు, దరిశి గ్రామం, దరిశి మండలం ప్రకాశం జిల్లా.

పై నంబర్ పిటిషన్ లో మీ యొక్క హాజరు నిమిత్తం తేదీ :11-04-2024 వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన ఉదయం 10.30కి పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ శ్రీకోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడనని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 11-04-2024

ఇట్లు
మానికొండ ఆదినారాయణ
అడ్వకేట్, పొదిలి రోడ్డు
చలమారెడ్డి బజార్, దరిశి
సెల్:7287970563

మహారాజశ్రీ ఒంగోలు ఏడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 212/2013

Between

రావులపల్లి రాఘవయ్య ...వాది

మరియు

పసుపులేటి లక్ష్మీనారాయణ మరియు ఇతరులు ..... ప్రతివాదులు

To

D13) రామిశెట్టి జ్వాలా లక్ష్మి
భర్త శేషయ్య, వయస్సు 54 సంవత్సరాలు, హిందూ, స్వర్ణ రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపుగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు నీకు నోటీస్ నిమిత్తం తేదీ 11-04-2024 కి వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తేలుపు కొనవలెయను లేనిచో కోర్టువారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM Ground & First Floor, Sri. Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020

M.A.148/1823 in O.A. No. 1977/2022

Between:
Canara Bank (Erstwhile Syndicate Bank), Markapur Branch, Prakasam Dist Rep by its Chief Manager . . . Applicant
And:
1). M/s Siri Exports rep by its Prop. Sri Chabolu Sriram Mohan
2).Sri. Chabolu Sriram Mohan
3).Sri.Rentachintala Madhusudana Sarma . . . Defendants
To:
D-1: M/s Siri Exports rep by its Prop. Sri. Chabotu Sriram Mohan D.No. 5-104-B, Block -4,Dist Koneti Street, Markapur-523316, Prakasam Dist.
D-2: Sri. Chabolu Sriram Mohan S/o Chennaiah D.No. 5-104-B, Block -4, Koneti Street, Markapur-523316 Prakasam Dist
D-3: Sri. Rentachintala Madhusudhana Sarma S/o Seshachala Subrahmanyam D.No. 5-104/B, Koneti Bazar, Near Sivalayam Markapur-523316, Prakasam Dist

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED FOR SHOULD NOT BE GRANTED

1. Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 (Copy enclosed) against you for the recovery of an amount of Rs. 28,21,310.49 Ps (Rupees Twenty Eight Lakhs Twenty one Thousand Three Hundred and Ten and Forty Nine Paise only) along with contractual rate of interest together with current and future interest and other relief's. You are hereby summons appear and file written statement before this Tribunal on 28-052024 at 10.30 a.m. to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Take notice that in case of default the application will be heard and deterimined in your absence.

Give under my hand and the seal of this Tribunal on this 26th day of March 2024
Signature of the Officer, Authorized to issuse Simmons Debt Recovery Tribunal, Visakhapatnam.

రాజకీయ నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి-వేటపాలెం

ఎన్నికల నియమావళి అతిక్రమించి సభలు, సమావేశాలు నిర్వహించరాదని చీరాల నియోజకవర్గంలోని ముఖ్య రాజకీయ నాయకుల అభ్యర్థులకు పోలీసులు సోమవారం నోటీసులు అందజేశారు. వేటపాలెం ఎస్ఐ జి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించినట్లు చెప్పారు. ఈ నోటీసులను వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు, టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య, ఆమంచి కృష్ణమోహన్‌కు అందజేసినట్లు చెప్పారు కచ్చితంగా ఎన్నికల నిబంధనలను పాటించాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 738/2023

పైడిమర్రి మురళీకృష్ణ .... వాది

వర్సెస్

1) తిరువీధి కృష్ణాంజనేయులు
2) తిరువీధి సాయి విఘ్నేష్ (మైనర్) రిప్రజెంటెడ్ బై 3వ ప్రతివాది
3) తిరువీధి రత్నమ్మ
పై అందరి నివాసం: నెహ్రూ బజారు, డోర్ నెం: 7/160, మార్కాపురం వాస్తవ్యులు .....ప్రతివాదులు

పై నెంబరు దావాను వాది మీపై సదరు కోర్టులో దాఖలు చేసియున్నారు. కోర్టు వారు సమనులు పంపిన యెడల డోర్ లాక్ అని తిరిగివచ్చినవి. అందులకు గానూ ఘనమైన కోర్టు వారు సమనులు సర్వీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ఆర్డర్ చేసిన యెడల వేయుచున్నాము. 26-04-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో మీరు హాజరు కావలెను. లేని యెడల ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు పాలించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-04-2024

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9392025215.

<u>జనరల్ నోటీసు</u>

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి.నెం: 2/2024

సూరె వెంకట సత్య మస్తానమ్మ .... పిటీషనర్

వర్సెస్

1) తడికమళ్ల పడిగలు
2) తడికమళ్ల నాగలక్ష్మి అలియాస్ లక్ష్మి
3) ది బ్రాంచి మేనేజన్, బ్యాంక్ ఆఫ్ బరోడా, మార్కాపురం
4) ది హెడ్ పోస్ట్ మాస్టర్, హెడ్ పోస్టాఫీస్, మార్కాపురం, మార్కాపురం డివిజన్ ...రెస్పాండెంట్లు

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం మార్కాపురం గ్రామానికి చెందిన శ్రీ బొగ్గరపు గీత, భర్త: బాలయ్య అను ఆమె 23-12-2023న మరణించియున్నారు. పిటీషనర్ యొక్క తల్లి గారైన బొగ్గరపు గీత పేరు మీద బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కాపురం, మరియు హెడ్ పోస్టాఫీస్ మార్కాపురం నందు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆర్‌డి, ఎస్‌బి మరియు టిడిఎస్ డిపాజిట్లు కలవు. బొగ్గరపు గీతకు ఏకైక సంతానం ఈ పిటీషనర్ మాత్రమే. ఆమె యొక్క ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆర్‌డి, ఎస్‌బి మరియు టిడిఎస్ డిపాజిట్లకు పిటీషనర్ మాత్రమే హక్కుదారురాలు. అందు వలన పిటీషనర్ పై కోర్టు యందు ఎస్.ఓ.పి కొరకు దాఖలు చేసియున్నారు. దీనిపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నయెడల వాయిదా తేదీ: 22-04-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారి యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా : 22-04-2024

టి.శివప్రసాద్
అడ్వకేట్, మార్కాపురం
సెల్ : 9642781036.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 2/2024

ఇన్

ఓ.ఎస్. 34/2008

మారూరి రామలింగారెడ్డి .... డి.హెచ్.ఆర్

వర్సెస్

షేక్ జైనాబి .... జె.డి.ఆర్

<u>జె.డి.ఆర్.</u>

షేక్ జైనాబి, భర్త: బాదుల్లా షేక్
నివాసం: గలిజేరుగుళ్ల గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై ఇ.పి.ని డి.హెచ్.ఆర్ స్పెసిఫిక్ ఫర్‌ఫార్మెన్స్ డిక్రీని జె.డి.ఆర్‌పై పొంది రిజిష్టరు నిమిత్తం పై కోర్టులో అండర్/ఆర్డర్ 21 రూల్ 22 మరియు రూల్ 34 సి.పి.సి ప్రకారం దాఖలు చేసియున్నారు. కోర్టు వారు సమన్లు పంపిన యెడల జె.డి.ఆర్‌కు ముట్టక తిరిగి వచ్చినవి. కావున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ వేయడమైనది. 24-04-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా లాయరు గారి ద్వారా హాజరు కాని యెడల నీపై ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు పాలించి సదరు షెడ్యూలు డి.హెచ్.ఆర్ తరపున రిజిష్టర్ చేయడం జరుగునని ఖండితముగా తెలియజేయడమైనది.

<u>షెడ్యూలు :</u>

ప్రకాశం జిల్లా కంభం సబ్ రిజిస్ట్రార్, బేస్తవారిపేట మండలం, పచ్చర్ల వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్వే నెం: 46/7లో ఒక ఎకరా పైకి 75 సెంట్లు.

<u>హద్దులు :</u>

తూర్పు : రోడ్డు, **దక్షిణం** : ఎం.కొండారెడ్డి భూమి, **పడమర** : పచ్చర్ల సుబ్రమణ్యం వగైరాల భూమి, **ఉత్తరం** : కె.చెన్నయ్య భూమి.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 24-04-2024

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9392025215.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 878/2023

ఇన్

ఓ.ఎస్. 738/2023

పైడిమర్రి మురళీకృష్ణ ...... పిటీషనర్/వాది

వర్సెస్

1) తిరువీధి కృష్ణాంజనేయులు
2) తిరువీధి సాయి విఘ్నేష్ (మైనర్) రిప్రజెంటెడ్ బై 3వ ప్రతివాది
3) తిరువీధి రత్నమ్మ
పై అందరి నివాసం: నెహ్రూ బజారు, డోర్ నెం: 7/160, మార్కాపురం వాస్తవ్యులు
...... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరు పిటీషన్ అండర్/ఆర్డర్ 38 రూల్ 5 సి.పి.సి ప్రకారం అటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంటుగా పిటీషనరు దాఖలు చేసియున్నారు. కావున కోర్టు వారు షెడ్యూలు ఆస్తిని అటాచ్‌మెంట్ ఆర్డర్ చేసి యున్నారు. రెస్పాండెంట్లకు నోటీసులు పంపిన యెడల అవి డోర్ లాక్ అని తిరిగి వచ్చినవి. కావున ఘనమైన కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపర్ పబ్లికేషన్ మీ యొక్క సమన్ల కోసం వేయడం జరిగింది. కావున వాయిదా తేదీ: 26-04-2024న ఉదయం 10:30 గంటలకు మీరు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా లాయరు ద్వారా గాదనీ సదరు కోర్టులో హాజరు కావలెను. లేని యెడల ఎక్స్‌పార్టీ చేసి షెడ్యూలు ఆస్తిని అటాచ్‌మెంట్ ఖచ్చితముగా చేయబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

<u>షెడ్యూలు :</u>

ప్రకాశం జిల్లా మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ జిల్లా, మార్కాపురం మున్సిపాలిటీ, సర్వే నెం: 308, నెహ్రూ బజారులో ఆర్.సి.సి మిద్దె, డోర్ నెం: 7/160.

హద్దులు :
తూర్పు: రామడుగు సుబ్బారావు వగైరాల మిద్దె
దక్షిణం: నెహ్రూ బజారు
ఉత్తరం: గొంది రస్తా మరియు కాలువ
పడమర: వాగిచెర్ల సుబ్బరత్నం గారి మిద్దె
ఇందుకు లోనైన 1173.3 చ.గ॥

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-04-2024

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9392025215.



మాట్లాడుతున్న ఎంపిడిఒ నగేష్‌కుమారి

పింఛన్ల పంపిణీపై సమీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్, నిబంధనల నేపథ్యంలో సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ పై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నగేష్ కుమారి మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు పంపిణీ చేయాలని సూచించారు. వద్ధులు వికలాంగులకి ముందుగానే చెప్పి అవసరమైతే వారికి ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ నిబంధనల మేరకు పెన్షన్ల పంపిణీలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఆదాయం రూ. 2,33,328

ప్రజాశక్తి సిఎస్ పురం

మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ఆదివారం ఆదాయం రూ. 2,33,328 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఇఒ గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.64,760, ప్రసాదం అమ్మకం ద్వారా రూ.23, 740 శాశ్వత అన్నదానికి రూ. 81, 828, ఆలయ మహాప్రాకార నిర్మాణానికి రూ.60,000, విరాళాలుగా రూ.3.000 వచ్చినట్లు ఆయన తెలిపారు.



స్థానికులతో మాట్లాడుతున్న విజయకుమార్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని మువ్వావారిపాలెంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి విజయకుమార్ ఇంటింటికీ తిగిరి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాకర్ల వెంకటరావు, చింతపట్ల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో 40 కుటుంబాల వారు సమక్షంలో టిడిపిలో చేరారు. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష,కార్యదర్శులు గొట్టిపాటి రాఘవరావు,వేల్పుల శ్రీను, జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధరరావు,యడ్లపలి ,రామబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు, గొల్లపూడి సుబ్బారావు, రావిపాటి రాంబాబు,మువ్వావారిపాలెం సర్పంచి బొడ్డు రవి,లాయర్ బొడ్డు రామలింగం, అలవలపాటి బ్రహ్మాజీ, బొడ్డు రామారావు, లక్ష్మినరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నిఖిత్ వర్మకు అభినందనలు

ప్రజాశక్తి-కొండపి

కొండపికి చెందిన యనమద్ని నిఖిత్ వర్మ నవోదయ విద్యాలయంలో సీటు సాధించాడు. గత జనవరి 20న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి నవోదయ విద్యాయలయంలో సీటు సాధించాడు. నిఖిత్ వర్మ గ్రంథాలయంలో నిర్వహించే చదవడం- మాకిష్టం కార్యక్రమంలో పాల్గొని పోటీ పరీక్షల పుస్తకాలు చదవి పరీక్షలో విజయం సాదించినట్లు తల్లిదండ్రులు వెంకట్రావు, ఆశవర్థిని తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు నిఖిత్ వర్మను అభినందించారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి- మద్దిపాడు

ఎన్‌ఆర్‌జిఎస్ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలానికి రూ.3.50 లక్షల పని దినాలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు డ్వామా పీడీ బొంతు అర్జున్ తెలిపారు. పనిదినాల టార్గెట్‌ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామంలోని అంజయ్య నగర్ సమీపంలో కూలీలు నిర్వహిస్తున్న కాలువ పూడిక తీత పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల్లో గరిష్టంగా రోజు వారీ కూలీ రూ.300 లభిస్తుందన్నారు. కూలీలు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో 10 ఫారం పాండ్‌లు, కాలువల్లో పూడికత తీత పనులు గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వెంకటస్వామి, ఏపీవో ధనుంజయ వర్మ, జెఇ కిషోర్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిని తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ అర్జున్

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

ప్రజాశక్తి-వెలిగండ్ల

రియల్టర్లు రాత్రి రాత్రే ప్రభుత్వ భూమిని చదును చేసి ఆక్రమించేందుకు యత్నించారు. స్థానికుల సమచారం మేరకు రెవెన్యూ అధికారులు వచ్చే సరికి అక్కడి నుంచి పరారీ అయ్యారు. ఈ ఘటన మండల కేంద్రమైన వెలిగండ్లలో చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు... వెలిగండ్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రిజిస్టర్ భూమిలో కొందరు వెంచర్ ఏర్పాటు చేశారు. ఆ వెంచర్‌కు ఎటు చూసిన దారి లేదు. దీంతో ఆ వెంచర్‌కు ముందు భాగంలోని సర్వేనెంబర్ 349/2 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వెంచర్‌లోకి వెళ్లడానికి దారి ఉంటుంది. వెంచర్‌కు ముందున్న ప్రభుత్వ భూమిని కలుపుకొని వెంచర్ వేయడానికి గతంలోనూ యత్నించారు. అప్పుడు రెవెన్యూ అధికారులు రాళ్ళు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అప్పటినుంచి అదును కోసం ఎదురుచూస్తున్న రియల్టర్లు ఆదివారం సాయంత్రం జనసంచారం లేని సమయంలో మట్టితోలి జెసిబితో చదును చేశారు. స్థానికులు ఈ విషయం గురించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. రెవెన్యూ అధికారులు వచ్చేసరికి అక్కడ నుంచి రియల్టర్లు పరారీ అయ్యారు. తహశీల్దారు డానియేల్, ఎస్క్మి శివ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. రోడ్డుకోసం ఏర్పాటు చేసిన కంకర్‌ను తొలగించారు. అనంతరం ఆ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆక్రమణను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు



టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-సిఎస్ పురం

పేదల సంక్షేమం కోసం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు టిడిపి కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని పెద్ద గోగులపల్లి, వెంగనగుంట, కె.అగ్రహారం, ఆర్కేపల్లి పంచాయతీల్లో సూపర్ సిక్స్ పథకాలపై సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పేదవారు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు తెలతిపారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు నాగిశెట్టి చినమాల కొండయ్య, పునుగుపాటి రవికుమార్, రామకష్ణంరాజు, వెంకటాద్రి, వెంకట కొండయ్య, నారాయణ, గల్లా చెన్నయ్య, చావా సుబ్బయ్య, చావా శేఖర్, శివయ్య, తిరుపతిరెడ్డి, దాసరి మల్లికార్జున పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

మండల పరిధిలోని పెద్ద గోగులపల్లి పంచాయతీ ఆరె పాలెం హరిజనవాడకు చెందిన 30 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో మూడో వార్డు మెంబర్ గంగాల ధనలక్ష్మి, మాజీ వార్డు మెంబర్ కనపర్తి లక్ష్మి, దిరిశనల పెద్ద గురువయ్య, కనపర్తి లక్ష్మయ్య, నారాయణ, కె.రామయ్య, గురవయ్య, కనపర్తి నారాయణ, కె.శివ అంకయ్య, పెద్దక్క, జ్యోతి, వెంగమ్మ, లక్ష్మి, అంజమ్మ, సుమలత, నారాయణమ్మ, బాలయ్య, శివయ్య ఉన్నారు.



మృతిచెందిన బుచ్చమ్మ

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-వేటపాలెం

వారంతా ఒకే గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు. రోజులాగే కూలి పని నిమిత్తం ట్రాక్టర్‌కు అమర్చిన వేరుశనగ జల్లెడపై కూర్చొని ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్‌కు అమర్చిన జల్లెడ రేకు విరిగింది. దీంతో కూలీలంతా బైపాస్ రోడ్డుపై చెల్లా చెదురుగా పడిపోయారు. దీంతో ఓ మహిళ మృతి చెందింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని లక్ష్మీపురం వద్ద ఉన్న బండోడు డొంక సమీపంలో అక్కయ్యపాలెం నుంచి మూడో కాలువ వద్ద సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అక్కయ్యపాలెం గ్రామానికి చెందిన కూలీలు వేరుశనగ కోత మిషన్ అమర్చి ఉన్న ట్రాక్టర్ జల్లెడపై కూర్చున్నారు. ట్రాక్టర్ ఘటనా స్థలం వద్దకు వెళ్లే సరికి జల్లెడ ఒక్కసారిగా విరిగిపడిపోయింది. దీంతో జల్లెడపై కూర్చుని ప్రయాణిస్తున్న కూలీలు తలో దిక్కుకు పడిపోయారు. నక్కల బుచ్చమ్మ (50) అక్కడిక్కడే మృతిచెందింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ సురేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి నర్శింగోలు, కట్టవారిపాలెం గ్రామానికి చెందిన రైతులు 897 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 667 బేళ్లుఅమ్మడు పోయాయి. వివిధ కారణాల చేత 230 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.232, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర రూ.228.03పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

పేదల సంక్షేమానికి కృషి : పానెం

ప్రజాశక్తి బల్లికురవ రూరల్

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు వైసిపి అద్దంకి నియోజక వర్గ అభ్యర్థి పానెం చిన్నహనిమిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మల్లాయపాలెంలో సోమవారం పర్యటించారు. తొలుత స్థానిక ఈర్ల గంగమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వమించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. హనిమిరెడ్డి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా హనిమి రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర మహిళాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపిలు, వైసిపి మండల కన్వీనర్, ఎంపిటిసిలు, సర్పంచులు, జెసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా మిత్రులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థి జస్వంత్‌ను అభినందిస్తున్న దృశ్యం

సాయిచైతన్య విద్యార్థికి నవోదయ సీటు

ప్రజాశక్తి - మార్కాపురం

జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విద్యార్థి గుండం జస్వంత్ సీటు సాధించినట్లు హైస్కూలు సెక్రటరీ, ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, కరస్పాండెంట్ ఎం చంద్రశేఖర్ తెలిపారు. 2024-25విద్యా సంవత్సరంలో నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. స్కూల్ మెమెంటో అందజేసి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు, విద్యార్థి తల్లి, దండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.




ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఎపిఒ జి లక్ష్మి

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని అనంతవరం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఎపిఒ జీ లక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు తీవ్రంగా ఉండడం వలన కూలీలు సకాలంలో పని ప్రదేశానికి వచ్చి పని పూర్తి చేసుకునేలా ఉండాలని సూచించారు. పిహెచ్‌సి ద్వారా ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. తప్పనిసరిగా కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని అన్నారు. అప్పుడే కనీస వేతనం రోజుకు రూ.300 వస్తాయని తెలిపారు. టీఏ కిషన్ మాట్లాడుతూ గతంలో వేసవి అలవెన్స్, పనిముట్లకు, రవాణా, త్రాగునీరు తదితర అలవెన్సులు ఉండేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు అవి రద్దు చేశారని తెలిపారు. పనికి వేతనం పడే అవకాశం ఉందని తెలిపారు. కావున కూలీలు పని కొలతల ప్రకారం చేయాలని సూచించారు. గతంలో మాదిరి కాకుండా ప్రతి 4గంటలకు ఒక ఫోటో తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కావున ఉదయం 6 గంటలకు, 10గంటలకు ఫోటోలు తీయాలి కాబట్టి వేసవిని దృష్టిలో పెట్టుకుని పని ప్రదేశానికి సకాలంలో రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బి సుబ్బారావు, ఎఫ్ఎ బి అంజయ్య, మురళి, సుభద్ర, రవి, నాగమ్మ పాల్గొన్నారు.



పెన్షన్ ఇళ్లవద్దే ఇవ్వాలన్న సిపిఎం నాయకులు

ఇంటి వద్దే పెన్షన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెన్షన్లు పంపిణీకి వాలంటీర్లను దూరంగా ఉంచాలన్న సూచించిన దృష్ట్యా పెన్షన్ కోసం సచివాలయాలకు రాలేని వారికి ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, పి మనోజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ మల్లికార్జునరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు వాలంటీర్లు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసేవారని ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున వాలంటీర్లను పెన్షన్ పంపిణీకి దూరంగా ఉంచాలని ఆదేశించిన మీదట తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పెన్షన్ పంపిణీలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

పింఛన్లపై వైసిపి 'చీప్' రాజకీయం

ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



ఎంఎల్ఎ ఏలూరి



ఎంఎల్ఎ గొట్టిపాటి

పెన్షన్ల పంపిణీపై వైసీపీ ఉద్దేశపూర్వకంగానే రాజకీయం చేస్తుందని, నిధులన్నిటినీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన సీఎం వైఎస్ జగన్ ఖజానాలో నిధులు నిండుకోవడంతో పెన్షన్ పంపిణీకి నగదు లేక కొత్త రాజకీయానికి తెర లేపారని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు మార్చి 16 - 30 మధ్య 15రోజుల్లోనే ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని అన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్య దర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణమని అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమీషన్‌కు గానీ, టిడిపికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఏప్రిల్ 1నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని సీఎం జగన్ అధికారులకు ఎందుకు ఆదేశాలు జారీచేయలేదని ప్రశ్నించారు. తన దుర్మార్గాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎన్నికల కమిషన్, టీడీపీపైన దుష్ప్రచారానికి తెరలేపాడని అన్నారు.

అద్దంకి : సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం కాని ఎన్నికల కమీషన్, టిడిపి కాదని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఏప్రిల్ 1నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్‌రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు. 1.35లక్షల మంది సచివాలయ సిబ్బంది ద్వారా ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యమేనని అన్నారు.

వాలంటీర్ వ్యవస్థపై కావాలనే విమర్శలు

ఎంఎల్ఎ కోన రఘుపతి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

వాలంటీర్ వ్యవస్థపై జనసేన, బిజెపి, టిడిపి కూటమి విషం చిమ్ముతోందని ఎంఎల్ఎ కోన రఘుపతి ఆరోపించారు. తన ఛాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమూల మార్పుకు శ్రీకారం చుట్టిన జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన అమలు చేశారని అన్నారు. ఈ వ్యవస్థపై కూటమి కుంపటి పెట్టడంతో ఈ నెల్లో వృద్ధులు, వికలాంగులకు అందాల్సిన పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని అన్నారు. రఘుపతి గురించి ఏదో నాలుగు అబద్ధపు మాటలు మాట్లాడి వెళ్ళిపోవడం చంద్రబాబుకు పరిపాటైందని అన్నారు. టిడిపి హయాంలో తవ్వేసిన ఇసుక గుంటలు సాకుగా చూపి ఇక్కడ ఇసుక దందా జరిగిందని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. ఇసుక సీనరేజీ ద్వారా రూ.13 కోట్లు రాబడి లభించింది అన్నారు. బిజెపితో పొత్తుతోనే చంద్రబాబు తన ఓటమిని అంగీకరించినట్లని అన్నారు. బిజెపితో పొత్తు లేకుంటే జైలుకి వెళ్లి ఊసలు లెక్క పెట్టాల్సి వస్తుందనే ఎంపీ సీట్లు ఇవ్వడంతో పాటు, అడగని బాపట్ల ఎంపి సీటును కూడా బిజెపి అభ్యర్థికి ఇచ్చారని అన్నారు. పేదలకి సెంటున్నర ఇళ్ల స్థలాలు ఇవ్వడం గొప్ప విషయమని ప్రజలు భావిస్తుంటే, దీనిపై కూడా విమర్శలు చేయడం అవివేకమని అన్నారు. బాపట్ల ఎంపిపీ చిన్నిపోతుల హరిబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎజ్రయ్య, వైసిపి మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎఎంసీ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో విద్యార్థి సదస్సు

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ స్థాయిలో వ్యవసాయ విద్యార్థి శాస్త్ర సాంకేతిక సదస్సు ఈ నెల 2, 3తేదీల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల్లో జరుగుతుందని డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ ఎవి రమణ తెలిపారు. కళాశాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 7వందల మంది విద్యార్థులు హాజరౌతారని తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సులే జరుగుతూ వచ్చాయని, తాజాగా జాతీయ స్థాయిలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో విద్యార్థుల జాతీయ స్థాయి సదస్సు తొలిసారిగా తమ కళాశాల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. భారత వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఆలోచనలను ఆవిష్కృతం చేసే దిశగా ఈ సదస్సు ఒక ఆలోచనకు రూపం ఇస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈపాటికే వివిధ రాష్ట్రాల శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంలో అనేక పరిశోధనాత్మక అంశాలపై జాతీయ స్థాయిలో జరిగిన అనేక సదస్సులు సత్ఫలితాలు ఇచ్చాయని అన్నారు.



ఆహ్వాన పత్రాలను విడుదల చేస్తున్న నిర్వాహకులు

700మంది విద్యార్థులు తమ పరిశోధన ఫలితాల పత్రాలను పంపినట్లు తెలిపారు. వారంతా ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు వివరించారు. వీటితోపాటు అమెరికా నుండి పరిశోధన పత్రం ఒకటి అందినట్లు వివరించారు. ఉత్తమ పరిశోధనలను ఈ సదస్సులో ఎంపిక చేస్తామని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డిడి స్మిత్, వ్యవసాయ కళాశాల అసోసియేటెడ్ బి శ్రీనివాసరావు, సాయిరాం, ఆహార విజ్ఞానం కళాశాల అసోసియేట్ డీన్ పాల్గొన్నారు.

పొదిలి కేంద్రంగా అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి - పొదిలి



అభివాదం చేస్తున్న వైసిపి నాయకులు ఎమ్మెల్యేలు

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజలందరికీ పొదిలి కేంద్రంగా అందుబాటులో ఉంటానని వైసిపి ఎంపి అభ్యర్థి చవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. మార్కాపురం రోడ్డులోని మాదిరెడ్డిపాలెం వద్ద వేకానంద కళాశాల ఆవరణలో ఎంఎల్ఏ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల ఆత్మీయ విందు సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ఏ వ్యాపారులు లేవని అన్నారు. తాను వైఎస్ఆర్ కుటుంభంలో ఒకడిగా పెరిగినట్లు చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించేలా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కాపురం అభ్యర్థి, ఎంఎల్ఏ అన్నా రాంబాబు, గిద్దలూరు అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి, ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకటరెడ్డి, సంతనూతలపాడు ఎంఎల్ఎ టిజెఆర్ సుధాకర్ బాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, వెన్నా హనుమారెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, వాకా వెంకటరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జూపల్లి ఏడుకొండులు, గుజ్జుల సంజీవరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె నూర్జాహాన్ బేగం, యక్కలి శేషగిరిరావు, కొవెలకుంట్ల నరసింహారావు, వై వెంకటేశ్వరరావు, రబ్బానీ, సిసికెఆర్ శ్రీను, ఆనికాళ్ల ఈశ్వరరెడ్డి, పేరం సుబాష్ చంద్రబోస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల : వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానిక బస్టాండ్ సమీపంలో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గంలో తనను 83వేలపైగా ఓట్ల మెజార్టీతో గెలిపించారని అన్నా రాంబాబు అన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, వెన్నా హనుమారెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకష్ణ, జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మోరా శంకర్‌రెడ్డి, ఎస్ పెద్ద వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, రాచమల్ల వెంకటరామిరెడ్డి, ఉడుముల గురువారెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డి, వెలుగొండ ఆలయ చైర్మన్ ఎస్ తిరుపతి రెడ్డి, మంచికల చిన్నకోటేశ్వరరావు, ఎస్ కోటేశ్వరావు, అంజిరెడ్డి, కొండారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం : వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు కలిసి సోమవారం బైక్ ర్యాలి నిర్వహించారు. ఎస్‌వికెపి కాలేజీ ఎదురుగా ఉన్న మైదానంలో ఏర్పాటు చేసిన సభలో చెవిరెడ్డి మాట్లాడారు. డాక్టర్ వైఎస్ఆర్ వెలుగొండ ప్రాజెక్టును 60 శాతం పూర్తి చేశారని అన్నారు. అందులో ఎక్కువ శాతం పనులను సీఎం జగన్మోహన్‌రెడ్డి పూర్తి చేశారని అన్నారు. గిద్దలూరు ఎంఎల్ఎ అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి, వైసిపి ఎర్రగొండపాలెం పరిశీలకులు వెన్న హనుమాన్ రెడ్డి పాల్గొన్నారు.



రిలేదీక్షలు ప్రారంభిస్తున్న ఇయు నాయకులు

ఆర్టీసీ కార్మికుల రిలేదీక్షలు

ప్రజాశక్తి - పొదిలి

స్థానిక డిపోలో అధికారుల నిర్లక్ష్యంతో నెలకొన్న సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఓబులేష్ అన్నారు. డిపో ఆవరణలో ఇయు ఆధ్వర్యంలో రిలేదీక్షలను సోమవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులపై కక్షపూరితమైన చర్యలకు పాల్పడే సూపర్ డెంటె (ట్రాఫిక్) ధనమ్మను వెంటనే బదిలీ చేయాలని, ఎంజె జిలాని అక్రమ బదిలీ నిలుపుదల చేసి డ్రైవర్స్, కండక్టర డ్యూటీ చార్టులు వెంటనే వేయాలని అన్నారు. లీవ్ పొజిషన్ కల్పించి, డిపోలో నెలకొన్న అశాంతిని తొలగించాలని కోరారు. మొదటి రోజుదీక్షల్లో రీజినల్ కార్యదర్శి పిడుగు వెంకటేశ్వరరెడ్డి, ఓబులయ్య ఆధ్వర్యంలో డ్రైవర్లు పి ఓబులేష్, ఎస్‌కె భాష, ఎం చెన్నయ్య పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - మార్కాపురం

మాజి ఎఎంసీ చైర్మన్ డివి కృష్ణారెడ్డి సోమవారం టిడిపిలో చేరారు. టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో చేరారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కృష్ణారెడ్డి వైసీపీలో చేరారు. ఆయనతోపాటు ఏరు రామిరెడ్డి కూడా చేరారు. కార్యక్రమంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల కాల్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు సుబ్బయ్య తెలిపారు. 08594243268 ఫోన్ నెంబర్ కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులనైనా ఫోన్‌చేసి చెప్పవచ్చని తెలిపారు.

రేషన్ దుకాణం, వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలోని విశ్వనాథపురంలో రేషన్ దుకాణంలో నిల్వలు, రేషన్ సరఫరా వాహనాలను కనిగిరి ఆర్డిఓ జాన్ ఎర్విన్ సోమవారం పరిశీలించారు. లబ్ధిదారులకు ఇంటి వద్ద బియ్యం సక్రమంగా అందించాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు ఉన్నారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 2 ఏప్రిల్ 2024

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- బాపట్ల

యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని స్వీప్ నోడల్ అధికారి వై.పిచ్చి రెడ్డి అన్నారు. స్వీప్ మరియుఎన్నికల నిఘా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఓటర్ల చైతన్య సదస్సు సోమవారం నిర్వహించారు. సదస్సుకు కళాశాల ఏడీ ఆచార్య ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకుంటేనే మానవుల్లో అస్తిత్వంలో ఉన్నట్లు నిరూపితం అవుతుందన్నారు. ఓటింగ్ శాతం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతుంది. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమర్థులైన వారిని ఎన్నుకొని, సుపరిపాలన సాధించుకోవాలన్నారు. ఓటు ప్రగతికి బాటలు వేయాలన్నారు. అనంతరం ఓటు వినియోగంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సదస్సులో నిఘా వేదిక కన్వీనర్ డాక్టర్ సాయిబాబు, కళాశాల అధ్యాపకుడు సత్యనారాయణ, స్వీప్ సిబ్బంది శ్రీధర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు : మంత్రి

ప్రజాశక్తి- శింగరాయకొండ


మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

మూడు పార్టీల కూటమి నాయకులు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దనిరాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. శింగరాయకొండలోని గంజి వారి కల్యాణ మండపంలో కొండపి నియోజకవర్గ స్థాయి యాదవ ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదవ సంఘం జాతీయ నాయకుడు బొట్ల రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ బీసీలకు వైసిపి ఎంతో అండగా ఉందన్నారు. ప్రత్యేకంగా యాదవులకు రాజ్యసభ పార్లమెంట్, శాసనసభ శాసనమండలి లాంటి పదవులతో పాటు మార్కెట్ కమిటీ, మున్సిపల్ చైర్మన్, జిల్లా పరిషత్, ఎంపిపి పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో మాయమాటలు చెప్పే కూటమి మూడు పార్టీలతో ముందుకొచ్చినట్లు తెలిపారు. కూటమి కులాల వారీగా చిచ్చులు పెడుడుతుందన్నారు. కూటమి కక్షతో వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని అడ్డుకున్నట్లు తెలిపారు. కొండేపి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఎడ్యుకేషనల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ రాష్ట్ర చైర్మన్ యనమల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి ఆదిమూలపు సురేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. పిచ్చయ్య యాదవ్, యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, పామర్తి మాధవరావు, మసనం వెంకట్రావు, కొండపి వైస్ ఎంపిపి రావులపల్లి రాజు, డాక్టర్ యన్నబత్తిన కార్తీక్ , తాండ్ర రామ్మూర్తి, టంగుటూరు ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ , బొట్ల సుబ్బారావు గాలి బుజ్జి, మాదాల శంకర్, పెరుగు కోటేశ్వరరావు పాల్గొన్నారు.


వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెపాలెంకు చెందిన బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుంచాల రవి, వైసిపి యువ నాయకుడు కుంచాల సాయి వేణు ఆధ్వర్యంలో 10 కుటుంబాల వారు సోమవారం వైసిపిలో చేరారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిలో చేరిన వారిలో కుంచాల రవి, కుంచాల శ్రీనివాసులు, గుంజి రవికుమార్, గుంజి రమణ తన్నీరు రమణయ్య, మాజీ ఎంపిటిసి కుంచాల మంగమ్మ, కుంచాల లక్ష్మమ్మ, వల్లెపు ఆదిలక్ష్మి, కుంచాల చిన్నమ్మ, తన్నీరు సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిద్దా వెంకటకృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి


నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సోదరుడు, ఆర్యవైశ్య ప్రముఖుడు శిద్దా వెంకటకృష్ణారావుకు పలువురు నివాళులర్పించారు. శిద్దా వెంకటకృష్ణారావు సంస్మరణ ,వైకుంఠ ఏకాదశి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శిద్దా వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వెంకట కృష్ణారావు కుమారులు శిద్దా వెంకట ఆంజనేయ వరప్రసాదరావు, శిద్దా కాశీవిశ్వేశ్వరరావు,శిద్దా వెంకటశ్రీనివాసరావు, శిద్దా రామకృష్ణ, కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటకృష్ణారావుకు నివాళులర్పించిన వారిలో శిద్దా వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు, శిద్దా నాగేశ్వరరావు, శిద్దా హనుమంతరావు, టిటిడి బోర్డు డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్, శిద్దా సుధాకర్, శిద్దా సురేష్, శిద్దా బాలాజీ, శిద్దా పెదబాబు,శిద్దా సాయిబాబు,శిద్దా సూర్యప్రకాశరావు,శిద్దా పవన్‌కుమార్, గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ గిరిబాబు, కృష్ణసాయి గ్రానైట్ మేనేజర్ కమలాకర్, వివిధ పార్టీల నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధరరావు, రావిపాటి రాంబాబు, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి శ్రీను, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు ఉన్నారు.

బూచేపల్లి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-దర్శి


పూజలు నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

దర్శి పట్టణంలోని శ్రీ సువర్చల సమేత ప్రసన్న ఆంజనేయ స్వామి తిరునాళ్ల సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, దర్శి మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, మాదాసి నారాయణరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు స్వామి దర్శించుకున్నారు. తాపీ మేస్త్రీల ఆధ్వర్యంలో మహిళలు కోలాటం ప్రదర్శించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. దాతలు మజ్జిగ, పులిహోర అందజేశారు.


టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

పామూరు పట్టణానికి చెందిన 30 ముస్లిం మైనారిటీ కుటుంబాల వారు టిడిపిలో చేరారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు పార్టీ చేరాయి. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజాశక్తి - మద్దిపాడు


బియ్యం అందజేస్తున్న ఉబ్బా వెంకటేశ్వర్లు

మండల పరిధిలోని తెల్లబాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ చీకటి ప్రసాద్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అందులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం బియ్యం పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చీకటి ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి కుటుంబ జీవనం కష్టంగా ఉందని పలువురు తమ దష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో వెల్లంపల్లికి చెందిన యాసిన్ సహకారంతో 25 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికం సంఘం నాయకులు కొంగాల చిన్న శ్రీనివాసరావు, బూరగ శ్రీనివాసరావు, చీకటి ప్రసాద్ పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : స్వామి

ప్రజాశక్తి-కొండపి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మండల పరిధిలోని వెన్నూరు గ్రామంలో శంఖారావం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలు, శంఖారావం, బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ టిడిపి హయాంలోనే పేదలు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయకుడు వివిధ పథకాలను తెచ్చినట్లు తెలిపారు. పథకాలు అమలు కావాలంటే చంద్రబాబు నాయుడును ముఖమంత్రి చేయాలన్నారు. వాలంటీర్ల ద్వారా గ్రామాలలో ఇచ్చే పింఛన్లు ఎన్నికల కోడ్ కారణంగా సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీపై వైసిపి అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

దేశం అభివద్ధి చెందాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ తెలిపారు. సిపిఐ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు . ప్రభుత్వ ఆస్తులను అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్నట్లు విమర్శించారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి బడా బాబులకు రుణమాఫీ చేసి దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. దేశ ప్రజలు మేధావులు ఆలోచించి మతాలపేరుతో ప్రజల ను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద ్దెదింపాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వై.రవీంద్రబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మౌలాలి, కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, ఎఐటియుసి కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి పి.మస్తాన్ రావు, కనిగిరి నియోజకవర్గం సహాయ కార్యదర్శి వి.సుబ్బారావు, కనిగిరి మండల కార్యదర్శి జిపి.రామారావు, పామూరు మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, సిఎస్‌పురం మండల ప్రధాన కార్యదర్శి పేద మస్తాన్, సహాయకార్యదర్శి జి. నరసింహులు, చెంచయ్య, యేసు, అంకమ్మ,పోలమ్మ, ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

వైభవంగా 'వెలుగొండ' తిరునాళ్ల

ప్రజాశక్తి -కొనకనమిట్ల

కొనకనమిట్ల మండలం గార్లదిన్నె పంచాయతీ పరిధిలోని వెలుగొండలో శ్రీవెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరునాళ్ల సోమవారం వైభవంగా నిర్వహించారు. ప్రజలు తెల్లవారు జామున నుంచే క్యూలో నిలబడి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పొదిలి సిఐ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. పొదిలి, మార్కాపురం, కనిగిరి డిపోల నుంచి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిపారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటం, భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

శ్రీనివాసరావుకు మాజీ ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్టలో కందుకూరి శ్రీనివాసరావు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్ సోమవారం శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు(బాబు), నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వాసు, మోహన్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు పట్టణంలో సురభి ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని సురభి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ దివాన్ బాషా సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొమరోలు మండల గ్రామాల పేద మహిళలను దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబ జీవనోపాధి కోసం, అలాగే భవిష్యత్తు కోసం ఈ కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా డాక్టర్ దివాన్ బాషా తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ నేర్పించి అనంతరం వారికి ఉపాధి కల్పిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడటానికి త్వరలో మ్యాను ఫ్యాక్చరింగ్ సెంటర్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాణి, తిరుమల కిషోర్ బాబు, రాజా శిక్షణ ఇచ్చే టైలర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఏలూరి'కి రవికుమార్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-వేటపాలెం

టిడిపి-జనసేన సమన్వయ కమిటీ కోఆర్డినేటర్‌గా తనను నియమించడం పట్ల వేటపాలెంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పొగడదండ రవికుమార్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును సోమవారం సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చి మంచిపేరు తెచ్చుకుంటానని 'ఏలూరి'కి హామీ ఇచ్చారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్తలు నూనె మరియబాబు, నూనె ఇశ్రాయేలు, ఎనిబెర యోబు, ఎనిబెర యాకోబు యర్రగొండపాలెం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు నివాసానికి వచ్చి టిడిపిలో చేరారు. ఎరిక్షన్ బాబు వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇచ్చి అండగా ఉంటామని ఎరిక్షన్‌బాబు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల నాసర్‌రెడ్డి, పెద్దారవీడు మాజీ జడ్పిటిసి జడ్డా రవి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల అబ్రహాం, త్రిపురాంతకం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వర్ధన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దంత సమస్యలపై ర్యాలీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలలో వరల్డ్ హెల్త్ మంత్‌ను పురస్కరించుకొని ప్రభుత్వ దంత వైద్యురాలు వి కళాసంధ్య ఆధ్వర్యంలో దంత సమస్యలపై ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ మహేశ్వరి, ఎముకల వైద్యులు సంజీవ్, హెడ్ నర్సు ఎలిజబెత్, సూపర్‌వైజర్ ఇజ్రాయేలు, ఆరోగ్య మిత్రలు సంగటి మణికుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-రాచర్ల: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాచర్ల మండలంలో రాచర్ల-గిద్దలూరు మెయిన్ రోడ్‌లో వాహనాల తనిఖీ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. రాచర్ల మండల కేంద్ర, పంచాయతీ పరిధి ఫారం బస్టాండ్‌లో సోమవారం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి బివిజి శ్రీనివాసులు తన సిబ్బందిచే ప్రతి వాహనం ఆపి తనిఖీ నిర్వహించారు. సి విజిల్ ద్వారా ఫిర్యాదులు రావడంతో తనిఖీ కార్యక్రమం చేపట్టామని ఫిర్యాదు అందిన కొద్ది సమయం లోనే వాటిని పరిష్కరించినట్లు తెలిపారు. వాహనదారులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించరాదని, తమ వాహనాల్లో ఎలాంటి అక్రమ రవాణా చేపట్టవద్దని తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుళ్లు మణికంఠ చెన్నారావు, వీడియో గ్రాఫర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు..

దోచిపెట్టిన జగన్‌రెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా సిఎం జగన్ తన సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధుల కొరతే కారణం గాని, ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ కాదని పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్‌రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యమన్నారు. జగన్‌రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే ఫించన్‌దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ.4,000 పింఛన్ అందిస్తామన్నారు. ఫించన్లు సకాలంలో ఇళ్ల వద్దనే పంపిణీ చేయకపోతే సీఎస్ జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి, సీఎం జగన్మోహన్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును, జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయూత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బును, మార్చి 14న బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం డబ్బును, ఆరోగ్యశ్రీకి ఇవ్వాల్సిన



మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబు

నిధులు రూ.13 వేల కోట్లు, మార్చి 16 నుంచి 30వ తేదీ లోపల అంటే 15 రోజుల్లోనే జగన్‌రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టాడని ఆరోపించారు. దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి ఖజానాలో సరిపడా నిధులు లేవని చెప్పారు. వాలంటీర్లు ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా జగన్‌రెడ్డి వారిని వైసీపీ కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశాడని చెప్పారు. వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్‌రెడ్డి కారకుడయ్యాడన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి ఫించన్ల పంపిణీని సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు వేగినాటి శ్రీనివాస్, కంచర్ల సత్యనారాయణగౌడ్, మంత్రూనాయక్, చిట్టేల వెంగళరెడ్డి, ఒంగోలు ఆదిరెడ్డి, జనసేన మండల కార్యదర్శి ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాపు నిర్వహిస్తున్న దృశ్యం

వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

బిటెక్ విద్యార్థులకు ఎథికల్ హాకింగ్‌పై రెండు రోజుల వర్క్ షాపు ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని సైబర్ సెక్యూరిటీ విభాగ విద్యార్థులకు ఎథికల్ హాకింగ్‌పై రెండు రోజుల వర్క్‌షాపును ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. డి సాయి సతీశ్, ప్రెసిడెంట్, ఎమర్స్ సొసైటీ, ఈ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి ఎం రమేష్ తెలిపారు. ఈ వర్క్‌షాపులో విద్యార్థులకు ఎథికల్ హ్యాకింగ్‌పై అవగాహన కల్పించి, ఎథికల్ హాకింగ్ సంబంధించిన వివరాలు, పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాపులో సైబర్ సెక్యూరిటీ విభాగంలో రెండు, మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొంటున్నారు.

ఇళ్ల వద్దనే పెన్షన్లు పంపిణీ చేయాలి: ముత్తుముల

ప్రజాశక్తి-రాచర్ల

సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని టిడిపి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. రాచర్ల మండలంలో 2రోజుల పర్యటనలో భాగంగా మొదటిరోజు మండలంలోని గ్రామాల్లో పర్యటించారు. ప్రతి గ్రామంలోనూ గ్రామపెద్దలు, మహిళలు, టీడీపీ కార్యకర్తలను కలుసుకొని ఆప్యాయంగా పలకరించారు. గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానని, పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమం అందించానని అన్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ తాను స్థానికంగానే నివాసం ఉన్నానే తప్ప ఎక్కడకు వెళ్లలేదని అన్నారు. తాను స్థానికుడనని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ఏ ఒక్క రోజు ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేయలేదని అన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తనకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్‌దారులకు నెలకు రూ.4,000 పెన్షన్లు ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారని అశోక్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

104 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రజలు 104 సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని డాక్టర్ జయకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని దేశాయిపేట ఉప ఆరోగ్య కేంద్రంలో 104లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 50 మంది ప్రజలు తమ ఆరోగ్యానికి సంబంధించిన సేవలు పొందారు. సురక్షితమైన వైద్యం అందిస్తున్నట్లుగా డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే సునీత సిహెచ్ఓ ఆర్ ఎంగిల్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆరిఫ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టి 20 విజేతలకు బహుమతుల పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్టలో వాశేపల్లి వెంకటేశ్వరరెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన పేర్నమిట్ట ప్రీమియర్ లీగ్ టి-20 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వాశేపల్లి వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి విజేత ఏఆర్11 జట్టుకు రూ.20,000/- బహుమతిగా వాశేపల్లి వెంకటేశ్వరరెడ్డి, ద్వితీయ బహుమతి వివిఆర్11 జట్టుకు రూ.15,000/- బహుమతిగా హిల్ సిటి పేర్నమిట్ట, తృతీయ బహుమతిగా కెఎంసిసి రూ.10,000/- బహుమతిగా బలిజేపల్లి మల్లికార్జునరెడ్డి అందజేశారు. అనంతరం యువతను ఉద్దేశించి వాశేపల్లి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం వాలీబాల్ క్రీడాకారులకు కిట్లను బహూకరించారు. యువత మాట్లాడుతూ తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్న వాశేపల్లి వెంకటేశ్వరరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మన్నం శ్రీనివాసరెడ్డి, బండి శ్యాంసుందరరెడ్డి, కంది రాజశేఖరరెడ్డి, తొండపరెడ్డి మహేష్ రెడ్డి, మచ్చా మురళీకృష్ణారెడ్డి, రేపూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలి: కల్పనారెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన వైసిపి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఆ పార్టీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ఆమె ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో లబ్ధిచేకూరిందని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేదవాడు సంతోషంగా జీవించారని అన్నారు. సంక్షేమ పథకాలు మరోసారి ఇంకా మంచిగా అందాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ తరపున గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందురు నాగార్జునరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆర్డి రామకృష్ణ, కాతా దీపిక, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో కల్పనారెడ్డి

అభివృద్ధి పేరుతో కుందేరును పూడ్చేస్తారా?

మాజీ మంత్రి పాలేటి రామారావు

ప్రజాశక్తి-చీరాల: అభివృద్ధి పేరుతో కుందేరును పూడ్చి ప్రజల సొమ్ముతో దుర్వినియోగం చేస్తూ పార్క్ నిర్మాణం చేస్తున్నారని వెంటనే దానిని డిమాలేషన్ చేయమంటే.. పార్కు ఇనాగరేషన్ చేయిస్తారా అని డ్రైనేజీ అధికారులపై మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఫైర్ అయ్యారు. కుందేరులో అధికారులు అక్రమంగా నిర్మించిన పార్క్‌లో వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక డ్రైనేజీ కార్యాలయంలో ఈఈ మురళీకష్ణను ఆయన కలిసి మాట్లాడారు. కుందేరును అభివృద్ధి పేరుతో డ్రైనేజీ, పంచాయతీరాజ్ అధికారులు కుమ్మక్కై పార్క్ నిర్మాణానికి పూనుకున్నారని అన్నారు. కుందేరు అభివృద్ధి పనులకు రూ.72 కోట్ల విడుదలకు ప్రతిపాదనలు పూర్తి అయ్యాయి అన్నారు. అయితే ఆ నిధులను దారి మళ్లించేందుకు అభివృద్ధి చేస్తున్నామంటూ కుందేరును పూడ్చి పార్కు పేరుతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ వద్ద ఈ అంశం గురించి చర్చిస్తామని, కలెక్టర్ ఎలా అనుమతులు ఇచ్చారో కోర్టుకు వెళ్లి కుందేరులో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తామంటూ మీడియాకు తెలిపి అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఆయన వెంట ప్రజా ఐక్యవేదిక నాయకులు గుమ్మడి ఏసురత్నం, కుందేరు పరిరక్షణ నాయకులు కటకం శ్రీనివాసరావు, పీటర్ రమేష్, పలువురు నాయకులు ఉన్నారు.

ఐనముక్కలలో ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని ఐనముక్కల గ్రామంలో గల కొండారెడ్డిపల్లెలో సోమవారం శ్రీమత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమతో సమేత పట్టాభిరామ చంద్రస్వామి జీవ ధ్వజ శిఖర కలశ నూతన విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు.

ఈ వేడుకను చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు వచ్చి తిలకించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.

పెరల్స్ బాధితుల ఎదురు చూపులు

- 15ఏళ్ల క్రితం పెరల్స్‌ఓ పొదుపు చేసుకున్న బాధితులు
- కట్టిన డబ్బు కోసం ఎదురుచూపులు
- ఏజెంట్ల మాటలు విని మోసపోయిన ఖాతాదారులు
- పెరల్స్ బాధితులను పట్టించుకోని ప్రభుత్వాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

దాదాపు 15ఏళ్ల క్రితం పెరల్స్ ఆగ్రోటెక్ కంపెనీ నిర్వాహకులు, ఆ కంపెనీ ఉద్యోగులు, ఏజెంట్లు చెప్పిన మాయమాటలు నమ్మి చమటోడ్చి కష్టపడి సంపాదించుకున్న డబ్బు ఆ కంపెనీలో పొదుపు చేసుకున్నారు. రెట్టింపు వస్తాయని ఆశపడ్డారు. పొదుపు గడువు పూర్తయ్యి తిరిగి తీసుకునే సమయం వచ్చింది. ఆశపడ్డ ఖాతాదారులు ఒకేసారి రూ.వేల నుంచి రూ.లక్షలు చెల్లించారు. కానీ కట్టించుకున్న సంస్థ చేతులెత్తేయడంతో పూర్తిగా నష్టపోయారు. అది తెలుసుకొని చేరుకునే లోపే ఆ సంస్థపై సెబీ ఆధ్వర్యంలో కేసులు వేశారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూ.49వేల కోట్లకు సంబంధించి తిరిగి ఖాతాదారులకు చెల్లించే విధంగా 2016లో రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఆరంలోద ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. పిఎసిఎల్‌కు సంబంధించిన ఖాతాదారులకు డబ్బు చెల్లించే విధంగా నిర్ణయించారు. ఇందుకు సంబంధించి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 196జిల్లాల్లో పెరల్స్‌కు సంబంధించిన ఆస్తుల అమ్మకం ప్రక్రియ ఆ కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించి డబ్బులు రాబట్టి ఖాతాదారులకు పూర్తిగా డబ్బులు చెల్లిస్తామని అప్పట్లో చెప్పారు. నిర్వహణ పూర్తయ్యే వరకు తాతాదారులు సంబంధిత డాక్యుమెంట్లు ఎవరికి ఇవ్వకుండా భద్రంగా ఉంచుకొని లోధ్రా కమిటీ, సెబి అడిగినప్పుడు, బాండ్లు డిపాజిట్లు వివిధ రకాల పత్రాలు సమర్పించాలని తెలిపారు. ఎనిమిదేళ్లయినా ఇప్పటికీ ఏం జరుగుతుందో ఖాతాదారులకు తెలియని పరిస్థితి. ఈ వ్యవహారం అంతా జరిగి ఇప్పటికి దాదాపు 9ఏళ్లయ్యింది. ఖాతాదారులకు తమ డిపాజిట్ల సొమ్ముకు సంబంధించి ఎక్కడ, ఏమి జరుగుతుందో, ఎప్పుడు వస్తాయో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎప్పుడు, ఎక్కడ, ఎవరిని కలవాలనేది కూడా తెలియక తికమక పడుతున్నారు.

అప్పట్లో డబ్బులు కట్టించుకున్న ఏజెంట్లు ఇప్పుడు దీని వివరాలు చెప్పే పరిస్థితి కానీ, ఖాతాదారులతో మాట్లాడే పరిస్థితి కానీ లేదని అంటున్నారు.

ఏజెంట్లకు లబ్ధి, డబ్బు చెల్లించిన ఖాతాదారులు డబ్బులు వస్తాయో, రావో తెలియని అయోమయో పరిస్థితిలో ఉన్నారు. అప్పట్లో డిపాజిట్లు సేకరించిన ఏజెంట్లు మాత్రం కంపెనీ నుంచి భారీగానే కమిషన్లు పొందారు. అత్యధికంగా డిపాజిట్లు చేయించిన ఏజెంట్లు తులాభారం సైతం తూగారు. ఇప్పుడు మాత్రం ఈ ఖాతాదారులకు సంబంధించిన సమాచారం ఇచ్చే పరిస్థితి లేదు.

ఖాతాదారులు కొంత మంది మరణం

కూలీ, నాలి చేసుకొని, చమటోడ్చి పని చేసే సామాన్య సన్నా, చిన్న రైతు కుటుంబాలు ఎక్కువగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పెరల్స్‌లో డిపాజిట్లు పొదుపు చేసుకున్నారు. డిపాజిట్ చేసిన వారిలో కొంతమంది వయోభారంతో, అనారోగ్యంతో మరణించారు. డిపాజిట్లు కట్టించుకున్న ఏజెంట్లు ప్రస్తుతం గతంలో వారు ఉన్న నివాస ప్రాంతాలను మార్చి వేరే ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

పెరల్స్ ఖాతాదారుల బాధలు పట్టని ప్రభుత్వాలు

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రూ.50వేల కోట్లు చెల్లించిన ఖాతాదారుల బాధలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టినట్లు లేదు. ప్రభుత్వపరంగా వారి మీద చర్యలు తీసుకొని ఖాతాదారులకు న్యాయం చేసేవిధంగా ప్రయత్నాలు చేసిన దాఖలాలు లేవు. దశాబ్దాలు గడిచిన విషయం లోధ్రా కమిటీ ఆధ్వర్యంలో ఉందన్న భావనలోనే ఉన్నారు. కనీసం ఆ కమిటీ లోనైనా ఏమి జరుగుతుందో, న్యాయం జరుగుతుందా లేదాని బాధ్యతగా తెలిపే ప్రయత్నాలు లేవు.

రూ.2.50లక్షలు చెల్లించాను



టి వెంకటేశ్వర్లు, ఇంకొల్లు.

నాకు ఒక ఎకరం సొంత పొలం ఉంది. కౌలు వ్యవసాయం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాను. అక్కడ వ్యవసాయం నష్టాలతో తిరిగి స్వగ్రామ మైన ఇంకొల్లు చేరుకొని మళ్లీ కొద్దిపాటి వ్యవసాయం చేసు కుంటూ భార్య సైతం కూలి పనులకు వెళుతూ కాలం గడుపుతున్నామని తెలిపారు. మా బంధువైన నాయుడు వెంకటేశ్వర్లుకు 15ఏళ్ల క్రితం ఒకేసారి రూ.2.50లక్షలు పెరల్స్‌లో డిపాజిట్ చేశాను. ఏడేళ్లలో కట్టిన సొమ్ముకు రెట్టింపు వస్తుందని చెప్పిన మాటలు విని మోసపోయాను. ఇప్పటికీ 15ఏళ్ళు అయ్యింది. ఒక్క రూపాయి తిరిగి రాలేదు. ఆయనను అడిగితే తన ఆరోగ్యం బాగాలేదు, ఎప్పుడు వస్తాయో తనకు మాత్రం ఏం తెలుసని తప్పించుకున్నాడు. ఆయనకు వయసు మీరింది. గతంలో జగనన్న అగ్రిగోల్డ్ డబ్బులతో పాటు పెరల్స్ డబ్బులు కూడా ఇప్పిస్తాడని చెప్పాడు. అధికారంలోకి వచ్చినాక ఆ దిశగా ప్రయత్నం చర్య తీసుకోలేదు.

కూలీపనులు చేసుకుంటూ పొదుపు చేశా



ఎం నాగలక్ష్మి, ఇంకొల్లు.

నేను వ్యవసాయ కూలి పనులు, పాడి గేదెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వచ్చే ఆదాయంలో ఏడాదికి రూ.17వేల చొప్పున పెరల్స్ సంస్థకు ఏజెంట్ మాటల విని పొదుపు చేశారు. చెల్లించటం పూర్తయ్యి తిరిగి తీసుకునే సమయంలో సంస్థ బోర్డు తిప్పిందని తెలిసింది. ఈ విషయం కోర్టు పరిధిలోకి ఉందని, పెరల్స్ ఆస్తులు అమ్మి మా డబ్బులు ఇస్తారని ఏజెంట్ చెప్పాడు. కానీ పదేళ్లు అయిన అతీగతీలేదు. ఇప్పుడైనా అధికారంలో ఉన్న ప్రభుత్వం గానీ, మళ్లీ అధికారంలోకి రాబోయే ప్రభుత్వం కానీ పెరల్స్ బాధితులను పట్టించుకోని సొమ్ములు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. మా ఊళ్లో వెంకటేశ్వర్లుతోపాటు మరికొందరు ఏజెంట్లుగా పనిచేశారు. కొంతమంది ఇప్పుడు గ్రామంలో నివాసం కూడా ఉండటం లేదు. గ్రామంలో 50మందికిపైగా చెల్లించిన వారు తమ దృష్టిలో ఉన్నారు. సన్నా, చిన్నకారు రైతులు, కూలీలు పొదుపు చేసుకుని మోసపోయారు.



మాట్లాడుతున్న తహశీల్దారు నాగరాజు

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహశీల్దారు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఓటరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యం విలువ ఓటు హక్కు వినియోగంపై ఆధారపడి ఉందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు విష్ణు, విఆర్‌ఒ శేషుబాబు, పంచాయతీ కార్యదర్శి చరణ్, మాజీ ఉప సర్పంచ్ కె వెంకటరావు, విఆర్‌ఎలు రత్న కిషోర్, సుబ్బారావు పాల్గొన్నారు.



గ్రామస్థులను పలకరిస్తున్న వైసిపి అభ్యర్థి బాలాజీ

వలపర్ల నుండి బాలాజీ ప్రచారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనకు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి యడం బాలాజీ కోరారు. వైసిపి శ్రేణులతో కలిసి మండలంలోని వలపర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్థానిక అభయ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆర్యవైశ్య కాలనీలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అందించిన సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసినట్లు తెలిపారు. కుల, మతాలు, ప్రాంతాలకు అతీతంగా రాష్టాభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి భూక్యా శాంతి భాయి, బాబు నాయక్, వైసిపి మండల అధ్యక్షులు పఠాన్ కాలేషా వలి, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, స్థానిక నాయకులు కోటినాగులు, ప్రగడ రామారావు, అజీమ్, మైలా చిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రచారంలో 'అన్నా' తనయుడు

ప్రజాశక్తి - మార్కాపురం

వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు తనయుడు అన్నా క్రిష్ణ చైతన్య పట్టణంలోని 7వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిఎం జగన్ చేసిన మంచిని వివరించారు. ఎంపీగా చెవిరెడ్డి భాస్కరెడ్డితో పాటు అన్నా రాంబాబును గెలిపించాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ కొత్త వీరవెంకటక్రిష్ణ, వైసిపి పట్టణ కన్వీనర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు సీరాజ్, షేక్ చిన్నషెక్షావలి పాల్గొన్నారు.

ఓటుకు రాలేని వారిని గుర్తించండి

ప్రజాశక్తి - పర్చూరు

పోలింగ్ కేంద్రం వద్దకు రాలేని ఓటర్లను గుర్తించాలని తహశీల్దారు సిహెచ్ సుబ్బయ్య బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం బిఎల్‌ఒల సమావేశం నిర్వహించారు. 85ఏళ్ల నిండినవారిని, 40శాతం పైబడి వైకల్యం కలిగిన వారిని గుర్తించాలని సూచించారు.

ముమ్మరంగా తనిఖీలు

ప్రజాశక్తి- మార్కాపురం

డిఎస్‌పి బాలసుందరరావు ఆధ్వర్యంలో సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ షేక్ అబ్దుల్ రెహమాన్, ఎం వెంకటేశ్వరనాయక్ ఇతర పోలీసు సిబ్బంది వివిధ ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ చేశారు.



మాట్లాడుతున్న ఈదా సుధాకరరెడ్డి

చంద్రబాబు పాత్రేమీ లేదు

ప్రజాశక్తి - మార్కాపురం

పశ్చిమ ప్రకాశంలోని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో టిడిపి అధినేత చంద్రబాబు పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకరరెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు కాలంలో చేపట్టిన వెలిగొండను గాలికి వదిలేస్తే డాక్టర్ వైఎస్ఆర్ అధికారంలోకి వచ్చిన పనులు ప్రారంభించి 60శాతం పనులు చేశారని అన్నారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు మిగిలిన 40శాతం పనులు పూర్తి చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒక్కో నిర్వాసితుడికి రూ.15లక్షల ప్యాకేజి ఇస్తామని చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, సయ్యద్ జావిద్ అన్వర్, వి మోషే, మస్తాన్, బడేసాహెబ్, షేక్ ఇస్మాయిల్, బొగ్గు రామిరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటివద్దనే ఓటు హక్కు

ప్రజాశక్తి - పర్చూరు

పోలింగ్ కేంద్రాలకు రాలేని 85ఏళ్ళ పైబడిన ఓటర్లకు, 40శాతం పైబడిన వికలాంగులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫారం12, డి పంపిణీ చేస్తామని బాపట్ల ఆర్‌డిఒ జి రవీందర్ తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఎఆర్‌ఒలు సిహెచ్ సుబ్బయ్య, మెహెర్ బాబు, ఫణీంద్ర బాబు, ప్రమీల, డిప్యూటి తహశీల్దారు పి సూర్యనారాయణ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వరికూటి వరలక్ష్మి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం వైసిపి, టిడిపి నాయకులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థుల కోసం వారి కుటుంబ సభ్యులు సైతం ప్రచారంలో ఉన్నారు. వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు కోసం ఆయన భార్య లక్ష్మి ప్రచారం చేస్తున్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.



ఎన్నికల ప్రచారంలో వరికూటి లక్ష్మి



పట్టణంలో పోలీసుల బలగాల కవాతు

సాయుధ బలగాలతో కవాతు

ప్రజాశక్తి - అద్దంకి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మండలంలోని ధేనువుకొండ, పేరయ పాలెం, మోదేపల్లి, కుంకుపాడు, కోటికలపుడి గ్రామాల్లో సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, పట్టణ పోలీసు అధికారులు, సోమవారం కవాతు నిర్వహించారు.



పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

కొమ్మర్నేనివారిపాలెం యుపి ప్రభుత్వ పాఠశాల్లో ఒకటి నుండి 8వరకు చదువుతున్న విద్యార్థులకు రోటరీ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి, పిల్లలకు పలకలు, పుస్తకాలు సోమవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్న మెడికల్ ఆఫీసర్ సంధ్య

ఎంసిహెచ్‌లో మజ్జిగ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని మాతాశిశు వైద్యశాలలో రోగులకు, సహాయకులకు వేసవిలో సేద తీర్చేందుకు మజ్జిగ పంపిణీని సోమవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య ప్రారంభించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. తొలి రోజు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారి చక్రపాణి సహకారంతో మజ్జిగ పంపిణీ ప్రారంభించినట్లు డాక్టర్ సతీష్ తెలిపారు.

పింఛన్లు ఇంటి వద్దే ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే పింఛన్ అందించేలా ఉన్నతాధికారులు, కలెక్టర్ చొరవ చూపాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం బాపట్ల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గంగయ్య మాట్లాడారు. వృద్ధులు, వితంతువులు, అనారోగ్యానికి గురైన అధిక శాతం మంది పెన్షన్ తీసుకుంటున్నారన్నారు. వారి ఇబ్బందుల దృష్ట్యా ఇంటింటికీ పెన్షన్ పంపిణీ అయ్యే విధంగా బాపట్ల జిల్లా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఎండలు తీవ్ర రూపం దాల్చుకున్న నేపథ్యంలో వద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు పెన్షన్లు తీసుకోవడానికి పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సచివాలయం పరిధిలో మూడు, నాలుగైదు గ్రామాలున్నాయని, కిలోమీటర్ల దూరం వచ్చి వెళ్లాల్సి వస్తోందని, దీంతో వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో అందరు సిబ్బందికీ కొన్ని గ్రామాలు, వార్డులు అప్పజెప్పి వారి ద్వారా ఇళ్ల దగ్గరే పింఛన్లు పంపిణీ చేయించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇదొక రాజకీయ అంశంగా చూడకూడదన్నారు. మూడో తేదీ నుండి పదో తేదీ వరకు పింఛన్లు పంపిణీ చేస్తామని చీఫ్ సెక్రటరీ చెబుతున్నారని, పింఛన్లు పంపిణీ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. దీనిపై సత్వరమే స్పందించకపోతే జిల్లావ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయాల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కృష్ణమోహన్, శరత్ పాల్గొన్నారు.

మాజీ సైనికుల సేవలు

ఎన్నికల్లో వినియోగించుకుంటాం..

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మే నెలలో జరిగే సాధారణ ఎన్నికలలో మాజీ సైనికుల సేవలను వినియోగించుకోనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. కనీసం 1500 మంది కావాలని ఆయన తెలిపారు. ఈ దిశగా మాజీ సైనికులను సన్నద్ధం చేయడానికి సోమవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో మాజీ సైనికుల సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు సేవలతోపాటు ఇతర యూనిఫారం సిబ్బందిని కూడా ఎన్నికల విధులలో వినియోగించుకునేలా ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు ఉండటంతో వారి సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించామన్నారు. ఈ దిశగా మాజీ సైనికులను సన్నద్ధం చేయాలని సంఘాల నాయకులను ఆయన కోరారు. ఈ విధులలో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. రెండు రోజులపాటు మే 12, 13 తేదీలలో మాజీ సైనికుల సేవలను వినియోగించుకుంటామన్నారు. ఇందు కోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు గౌరవ వేతనాన్ని కూడా చెల్లిస్తామని ఆయన తెలిపారు. దేశభద్రతలో సేవలందించిన సైనికులకు, దేశవ్యాప్తంగా జరుగుతున్న సాధారణ ఎన్నికలలోనూ మరోసారి సేవచేసే అవకాశం ఈ సందర్భంగా వచ్చిందన్నారు. జిల్లాలోని మాజీ సైనికులు తమవంతుగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ దిశగా ఆయా మండలాల స్థాయిలో మాజీ సైనికులతో సమావేశాలు నిర్వహించాలని పోలీసు ఎస్. హెచ్. ఓలను కూడా ఆదేశిస్తామన్నారు. స్థానిక నియోజకవర్గాలలోనే వారికి విధులను కేటాయిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణ కోసం తీసుకురావడానికి, అనంతరం వారి స్వస్థలాలకు చేరవేయడానికి ప్రత్యేక వాహన సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. పెద్ద సంఖ్యలో మాజీ సైనికులను సమీకరించిన సంఘాలకు జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తన చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు, డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం. రజనీ కుమారి, ఇతర అధికారులు, కంభం, రాచర్ల, బేస్తవారిపేట, కొమరోలు, మార్కాపురం, గిద్దలూరు, ఒంగోలు మాజీ సైనికుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై సమగ్ర శిక్షణ



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల విధులపై ప్రోసీడింగ్ ఆఫీసర్ (పిఒ), అసిస్టెంట్ ప్రోసీడింగ్ ఆఫీసర్స్ (ఏపిఒ).లకు సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఒ) ముఖేష్ కుమార్ మీనా సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిఒలు, ఏపిఒల విధులు, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపైన అన్ని జిల్లాల యంత్రాంగం చేపట్టిన చర్యలపై సిఈఒ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఒలకు, ఏఆర్ఒ లకు ఇప్పటికే జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు. వీరు క్షేత్ర స్థాయిలో పోస్టల్ బ్యాలెట్స్, హోమ్ ఓటింగ్ టీమ్‌లకు శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. అదే విధంగా పిఒలు, ఏపిఒల విధుల నిర్వహణపై ఈ నెల 5, 7వ తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది అందరికీ తగిన అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకష్ణ, డిఆర్ఒ ఆర్. శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. సాధారణ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై సోమవారం స్పందన హాలులో జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రంజిత్‌బాషా మాట్లాడుతూఐ సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమై 25వ తేదీతో ముగుస్తుందన్నారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన 26వ తేదీ ఉంటుందన్నారు. నామినేషన్ పత్రాల ఉపసంహరణ ప్రక్రియ 29వ తేదీన ముగుస్తుందన్నారు. మే నెల 13వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలపై ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. 1,510 పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, ర్యాంప్, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 120 శాతం ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులకు మూడు వాహనాలకే అనుమతి ఉందన్నారు. ఆరో కార్యాలయానికి వంద మీటర్ల వరకు మాత్రమే వాహనాలకు అనుమతి ఉందన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులతోపాటు మరో నలుగురు మాత్రమే లోపలికి వెళ్లడానికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఒక్కొక్క అభ్యర్థి నాలుగు నామినేషన్ పత్రాలు వేయడానికి అవకాశం ఉందన్నారు. అఫిడవిట్, ఓటు ధ్రువీకరణ పత్రం, పార్టీ బలపరిస్తే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు నామినేషన్ తో పాటు ఇవ్వాల్సి ఉందన్నారు. అభ్యర్థిపై క్రిమినల్ కేసులు ఉంటే పత్రికలు, చానల్స్‌లలో ముందస్తుగా ప్రకటన ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద అద్దంకి, బాపట్ల, చీరాల ప్రాంతాలలో మూడు కేసులు నమోదు అయ్యాయన్నారు. రూ.21 వేలు జరిమానా విధించామన్నారు. కోడ్ ఉల్లంఘించిన తొమ్మిది మంది వాలంటీర్లు, నలుగురు కాంట్రాక్ట్ ఉద్యోగులు, మరో ఇద్దరు ఎండియు వాహనాల నిర్వాహకులను తొలగించామని ఆయన స్పష్టం చేశారు. సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. సరైన అనుమతులు లేకుండా ఎక్కడైనా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తరువాత బ్యాంక్ సెక్యూరిటీ సిబ్బంది తప్ప ఎవరు ఆయుధాలు కలిగి ఉండడం కానీ, ప్రదర్శించడం గాని చేయరాదన్నారు. 2019 ఎన్నికలతో పోలిస్తే ఇప్పటికే 400 శాతం అధికంగా మద్యాన్ని సీజ్ చేశామన్నారు. మీడియా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న పి.పరమేశ్వరరెడ్డి

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు

ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ ఒంగోలులోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లోని ఏఆర్ కార్యాలయ ఆవరణలో కొత్త హంగులతో ఆధునీకరించిన జిల్లా ఆర్మ్డ్ రిజర్వు డ్యూటీ ఆర్ఎస్సై, గార్డ్ రూమ్ లను సోమవారం ఎస్‌పి ప్రారంభించారు. తొలుత జిల్లా ఎస్‌పి గార్డ్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని, వారి అవసరాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వహించడానికి తగిన సౌకర్యవంతమైన సదుపాయాలు కల్పించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి (క్రైమ్)ఎస్‌వి శ్రీధర్ రావు, ఏఆర్ ఎఎస్‌పి అశోక్ బాబు, ఏఆర్ డిఎస్‌పి చంద్రశేఖర్, ఒంగోలు తాలూకా సిఐ భక్తవత్సల రెడ్డి, ఆర్ఐలు రమేష్ కష్ణ, సీతారామి రెడ్డి, ఆర్ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



సూపర్‌సిక్స్ పథకాల కరపత్రం మహిళకు అందజేస్తున్న గొట్టిపాటి రవికుమార్

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి


'మహాశక్తి' పేరుతో పెద్దపీట

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి టిడిపి మేనిఫెస్టోలో మహాశక్తి పేరుతో పెద్దపీట వేస్తున్నట్లు అద్దంకి ఎమ్మెల్యే, టిడిపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పట్టణంలోని 20వ వార్డులో మూడో రోజు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాల హామీలతో కూడిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. వార్డులోని మౌలిక వసతుల కల్పన, నూతన గృహాలు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, దష్టికి వచ్చిన పలు సమస్యలను మొదటి ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని చెప్పారు. వైసీపీ పాలనతో ప్రజలంతా నష్టపోతున్నారని చెప్పారు. చెత్త మీద కూడా పన్ను వేసిన ఏకైక ప్రభుత్వం జగన్‌రెడ్డిది అని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లను ఎందుకు మూసివేశారు? అని ప్రశ్నించారు. 5 సంవత్సరాల కాలం పూర్తయినా పేదవాళ్లకి టిడ్కో గహాలు ఇవ్వడం చేతకాని జగన్‌రెడ్డి చెత్త పరిపాలన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గుండ్లకమ్మ నుండి శింగరకొండ టిడ్కో గహాల వరకు నీటిని అనుసంధానం చేస్తూ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదించి నిధులు మంజూరు చేయడం జరిగిందని, కానీ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టిడ్కో ఇళ్ళ వద్ద చేపట్టాల్సిన పైపులైన్ పనులు, ట్యాంక్ నిర్మాణాలను పూర్తిగా రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గహాలను చూపించి మరో 4 వేల కోట్ల అప్పు కోసం వైసిపి ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలాజీని కలిసిన లలిత్‌కుమార్



బాలాజీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న లలిత్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీని దర్శి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కలిసిన లలిత్ కుమార్ దర్శి నియోజకవర్గం స్థితిగతులు వంటి విషయాలపై నూకసాని బాలాజీతో చర్చించారు. రాబోయే ఎన్నికల్లో దర్శి నియోజకవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసే విధంగా సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ లలిత్ కుమార్ నూకసాని బాలాజీని కోరారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ పార్టీ నేతలు పాల్గొన్నారు.